## అడల్ట్స్ ఓన్లీ కథ A

వరుణదేవుడు పుడమి పడతిని వానచినుకుల్తో అభిషేకిస్తున్నాడు. చినుకు చినుకుకూ ఆ ఇంతి పరవశించిపోతున్నది. ఆ పారవశ్యమే పచ్చదనమై పృథ్వీలలామ శరీరాన్ని అల్లుకుంటున్నది.

# చిత్రం

నేలకన్నియ కట్టిన పచ్చచీరపై రంగురంగుల పూలు రంగవల్లికల్ని దిద్దుతున్నాయి. కన్నియ చంద్రముఖంపై నీలాంబరం మేలిముసుగు కప్పింది. నిత్యయవ్వని వక్షంపై పెల్లుబుకిన ఎత్తయిన రెండుకొండల నడుమ ఓ సెలయేరు ముత్యాలహారమై ఊగి చెలరేగి నాభిలోయలోకి పరుగుతీస్తున్నది. పుడమి సౌందర్యానికి సాగరుడు అలలు అలలుగా ఉప్పొంగి ఆమెనాలింగనం చేసుకోవాలని విఫలప్రయత్నం చేస్తూనే ఉన్నాడు.



విశాఖపట్నం రుషీవాలీ కొండల చేరువలో సాగరతీరంలో గీతమ్ ఇన్స్టిట్యూట్స్ పరంపరలో కొత్తగా వెలసిన ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో అది చిత్రలేఖన విభాగం. విభాగాధిపతి షణ్ముఖ్ కిటికీ గుండా ప్రకృతి సింగారాల్ని దర్శిస్తున్నాడు.

''మే ఐ కమిన్ సర్'' వీణ మోగినట్లు అనిపించింది షణ్ముఖ్‌కు. ఎదురుగుండా నిలువెత్తు సౌందర్యం వినయంగా నిలబడి ఉంది. అబ్బురపడ్డ షణ్ముఖ్ సాదరంగా సౌందర్యానికి స్వాగతం పలికాడు. షణ్ముఖ్ ఎడదలో అడుగులో అడుగువేస్తూ ఆ సౌందర్యం షణ్ముఖ్ ఎదురుగా ఆసీనురాలైంది.


''సార్ నా పేరు సౌజన్య. మీ డిపార్ట్‌మెంట్‌లో లెక్చరర్ పోస్టుకు అప్లై చేశాను'' అని పరిచయం చేసుకుందామె. పలుకుతుంటే మల్లెల మార్దవం గుబాళించింది. అధరాలు మధువుల్ని ఒలికించాయి. బుగ్గలపై పడుతున్న చిన్ని సొట్టలు ఎదుటివాడెంతటివాడైనా సరే మైకపు ముగ్గులోకి దింపకుండా ఉండలేకపోతున్నాయి. ఉచ్ఛ్వాసనిశ్వాసలకు లయబద్ధంగా ఆడే ఆమె వక్షోజాల పొంకాన్ని ఊపిరి బిగబట్టి గమనిస్తున్న షణ్ముఖ్‌కు ఆ మాటల్తో మత్తు ఒక్కసారిగా మాయమై కర్తవ్యం వెన్నుచరిచినట్లనిపించింది.

''ఐతే నేనేం చేయగలను? అపాయింటింగ్ అథారిటీ కాలేజ్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్‌ది. మీరాయన్ను కలవండి'' ఊహావైహాయస వీధుల్ని వీడి వాస్తవాల వాడకు చేరుతూ అన్నాడు షణ్ముఖ్.

''ఆయన్ను కలిసే మీ దగ్గరకు వచ్చాను. నా అప్లికేషన్ మీద నోట్ రాసే మీ వద్దకు పంపారు'' సాధ్యమైనంత కన్విన్సింగ్ స్వరంతో పలుకుతూ తన అప్లికేషన్‌ను, సర్టిఫికెట్లను, తన చిత్రాలతో కూడిన బ్యాగ్‌ను షణ్ముఖ్ ముందు ఉంచింది సౌజన్య.

''మీ డిపార్ట్‌మెంట్‌లో లెక్చరర్ పోస్టుకు కావల్సిన అర్హతలన్నీ ఈ అప్లికెంట్‌కు ఉన్నాయని నా ఉద్దేశం. మీరూ పరిశీలించి సంతృప్తి చెందితే ఈమెకు అప్పాయింట్‌మెంట్ ఇద్దామని కమిటీ అభిప్రాయం'' అని సెక్రటరీ రాసిన నోట్ చూసి ఆమె సర్టిఫికెట్లను, యోగ్యతాపత్రాల్నీ, ఆమె చిత్రాల్నీ పరీక్షించసాగాడు షణ్ముఖ్.

శ్రీదత్తప్రసాద్ పరమాత్ముని




తల వంచుకుని తన సర్టిఫికేట్లను పరిశీలిస్తున్న షణ్ముఖ్‌ను సౌజన్య విప్పారిన నేత్రాలతో చూడసాగింది. ఆరడుగుల పొడుగుకు తగ్గ దృఢమైన శరీరం. గంభీరమైన వదనం. విశాలనేత్రాలు, సునిశితమైన చూపులు; కొనదేలిన ముక్కు, ఎత్తయిన వక్షస్థలం, స్పష్టమైన, ఆకర్షణీయమైన కదలికల్లో ఆర్టిస్టిక్ అప్రోచ్. 'ఎ కంప్లీట్ మాన్' అని అనుకుంది సౌజన్య.

''యస్ యు ఆర్ ఫుల్లీ క్వాలిఫైడ్. ఇంకా చెప్పాలంటే మీరు ఓవర్ క్వాలిఫైడ్ కూడా. చిత్రకళలో మీ యోగ్యతల్ని అభినందించక తప్పదు. ముఖ్యంగా సింగపూర్ ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో కన్సొలేషన్ బహుమతి పొందిన మీ చిత్రం నన్నెంతో ఆకట్టుకుంది. దానికి మీరిచ్చిన 'సెక్సీలవ్' అన్న క్యాప్షన్ నాకు మరీమరీ నచ్చింది. ఓ పెద్దకథ ద్వారానో, ఓ చిన్న నవల ద్వారానో కూడా చెప్పలేనన్ని బరువైన భావాల్ని అతి తేలిగ్గా ఒక్క చిత్రం ద్వారా మీరు చెప్పగలిగారు. చిత్రాలు కేవలం నేత్రానందానికే కాదు, మంచి మంచి ఆలోచనల్ని సైతం రేకెత్తించగలవనే సత్యాన్ని గొప్పగా ప్రదర్శించారు'' షణ్ముఖ్ మాటల్లో ఆరాధన, కళ్లల్లో ఆత్మీయత తొంగిచూసింది.

''ఔను నిజమే. సెక్స్ అనేది ప్రేమ వ్యక్తీకరణకు ఒక బలమైన ప్రక్రియ మాత్రమే. సెక్స్ ద్వారా ఉన్మాదం కాదు ఉద్రేకం కాదు ప్రేమ అభివ్యక్తం కావాలి. శారీరక స్పర్శవల్ల ఏ సుఖమైతే దక్కుతుందో అది ఇంద్రియజన్యం మాత్రమే కాదు. ప్రధానంగా అది మానసికమైనది. ఆరోగ్యవంతమైన మనసు ఇంద్రియాతీతమైన సుఖాన్ని అందించగలదు. మీ అభిప్రాయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తాను'' అన్నాడు షణ్ముఖ్. అతని విశ్లేషణాత్మక దృక్పథానికి అబ్బురపడకుండా ఉండలేకపోయింది సౌజన్య.

''ఇంతకీ మీకా చిత్రానికి కన్సొలేషన్ బహుమతే ఎందుకు వచ్చిందో ఎప్పుడైనా ఆలోచించారా?'' సూటిగా ప్రశ్నించాడు షణ్ముఖ్.

''ఉహూ లేదు సార్. ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్‌లో మొదటి ప్రయత్నంలోనే అంతమాత్రం పురస్కారం లభించినందుకే నేను సంతృప్తి చెందాను'' అన్నది సౌజన్య.

''అదే తప్పు. తృప్తి కళాకారుణ్ణి ఆలోచింపనివ్వదు. ఆ స్థితిలో కళాకారుడు ద్రష్టకాలేడు. ద్రష్టకాలేనివాడు స్రష్ట కూడా కాలేడు'' షణ్ముఖ్ మాటల్లో సౌజన్య ఒక నిండైన కళాతపస్విని దర్శించగలిగింది.

''అది సరే. మరి నా చిత్రానికి ఇంకా గొప్ప బహుమతి ఎందుకు రాలేదో మీరు చెప్పనేలేదు'' ప్రశ్నార్థకంగా అన్నది సౌజన్య.

''మీ చిత్రంలో ప్రియుని కౌగిట్లో ఒదిగిన ప్రియురాలి బాడీ లాంగ్వేజ్ సిగ్గును బిడియాన్ని ఉద్వేగాన్ని సూచిస్తోంది. అంతవరకూ తప్పులేదు. ఇవి స్త్రీ సహజగుణాలు. అందునా తొలిసమాగపు లక్షణాలు. ప్రేమ ఉన్నచోట ఆ స్త్రీ సహజమైన సిగ్గులో అంతులేని పారవశ్యపు జాడలుండాలి. బిడియంలో తీయని ఆర్ద్రత చోటు చేసుకోవాలి. ఉద్వేగంలో ఆత్మ సమర్పణ భావం తొణికిసలాడాలి. అప్పుడే ప్రియుని కౌగిట్లో ప్రియురాలు వికసించిన పువ్వవుతుంది. వాళ్ళప్పుడే ప్రేమికులవుతారు. లేకుంటే కాముకులుగానే మిగిలిపోతారు. మీ చిత్రంలో ప్రేయసి సిగ్గులో సంశయం, బిడియంలో భయం, ఉద్వేగంలో ఆందోళన నీలినీడల్లా వెంటనంటాయి. అందుకే ఆమె ప్రియుని కౌగిట్లో బిగుసుకున్నట్లనిపిస్తోంది. అందించాల్సిన ప్రేమ సందేశాన్ని పూర్తిగా ప్రతిబింబించడంలో మీ చిత్రం పరిపూర్ణతను పొందలేకపోయింది. అందుకే మీరు కన్సొలేషన్ బహుమతితోనే సంతృప్తిపడాల్సి వచ్చింది. ఇది కేవలం నా ఊహే సుమా!'' తన పరిశీలనను వ్యక్తపరిచాడు షణ్ముఖ్.

సౌజన్య ఆ చిత్రాన్ని కన్నార్పకుండా చూడసాగింది. తన చిత్రంలోని ప్రేయసి బాడీ లాంగ్వేజ్‌లో షణ్ముఖ్ చెప్పిన లక్షణాలు సూక్ష్మంగా స్ఫురిస్తున్నా, స్థూలంగా తన కుంచె ఎక్కడెక్కడ తప్పటడుగులు వేసిందో అవగతం కాలేదు సౌజన్యకు. అందుకే అడిగింది సౌజన్య ''నా కుంచె పొరబడిన స్పాట్స్‌ను మరింత స్పష్టంగా వివరించగలరా?'' ఆమె పలుకుల్లో ఒక అధ్యయనశీలి

## నాకా ఉద్దేశ్యం లేదు

డాక్టర్ కాబోయి యాక్టర్ అయ్యాం అంటుంటారు చాలామంది. అయితే సినిమాల్లోకి వచ్చి ఇక్కడ ఇమేజ్ సంపాదించుకున్నాక రాజకీయాల్లోకి చేరేవాళ్ళు చాలా మంది ఉన్నారు. 'సినిమాల్లో నటిస్తూ మంచి నటిగా పేరు తెచ్చుకున్నాను. ఇప్పుడు నిర్మాతగా మారి మంచి సినిమాలు తీయాలని ఆకాంక్షిస్తున్నాను. నా చేతిలో ఇప్పుడు చాలా సినిమాలున్నాయి. రాజకీయాల్లో చేరే ఉద్దేశ్యం నాకసలు లేదు. రాజకీయాల గురించి తప్ప మరేదైనా విషయం గురించి అడగండి' అంటూ రుసరుసలాడుతోంది ఊర్మిళా.



ఆర్తి, జిజ్ఞాస తొణికిసలాడింది.

''వైనాట్, డెఫెనట్లీ. మీ కుంచె చిత్రంలోని ప్రేయసి వదనంపై ముఖ్యంగా చెక్కిళ్లపై, నుదుటిపై రెండుమూడు రేఖల్ని అదనంగా ఉంచి సంశయసంకేతాల్ని అందించింది. కనుకొనల చిత్రణలో మీ కుంచె అధికమైన వత్తిడికి లోనై భయాల నీడల్ని స్ఫురింపచేసింది. ఇంక వక్షోజాల చిత్రణలో మీ కుంచె తడబడింది. అందుకే ఆమె వక్షోజాలు సంకోచాన్ని పొంది ఆందోళనను వ్యక్తం చేసాయి. ఇవీ మీ కుంచె చేసిన పొరపాట్లు'' అని అంటూ ఆగిపోయాడు షణ్ముఖ్.

సౌజన్య కళ్ళు చిత్రంలో షణ్ముఖ్ చెప్పిన స్పాట్స్‌ను గుర్తించడంలో నిమగ్నమైనాయి. 'ఔను. షణ్ముఖ్ అబ్జర్వేషన్స్ అక్షరసత్యాలు. అంటే తన ఊహల్లో ప్రేమ స్వరూపిణి మానసిక స్పందనలు పరుగులు తీస్తున్నా, తన కుంచె పెద్దలు కూర్చిన పతిదేవుని కౌగిట్లో ఆందోళనల ఆవరణలో భయాల బంధాలతో బిగుసుకుపోయి ఛాందస యువతి మనోభావాల రంగుల్నే రంగరించుకుంది. నిజమే' సౌజన్య అంతరంగం పలికింది.


''థాంక్యూ సర్. మీ అబ్జర్వేషన్స్ సింప్లీ సూపర్బ్. ఒక కళాకారుణ్ణి తీర్చిదిద్దడంలో మీ నైపుణ్యం అమోఘం. నా భావి చిత్రరచనా వ్యాసంగానికి మీరిచ్చిన సూచనలు తప్పక మార్గదర్శకాలవుతాయని నేను పరిపూర్ణంగా విశ్వసిస్తున్నాను. థాంక్యూ. థాంక్యూ వెరీమచ్. బైదిబై నేను మీ దగ్గరకు వచ్చిన పని గురించి మీరు చెప్పనేలేదు. అదే నా అప్పాయింట్‌మెంట్ సంగతి...'' అంది సౌజన్య.

''ఎక్స్‌క్యూజ్‌మీ మిస్ సౌజన్యా! కేవలం యోగ్యతాపత్రాన్ని ఆధారంగా చేసుకుని మీ అప్పాయింట్‌మెంట్‌కు నేనంగీకారాన్ని తెలుపలేను. మీకు పుష్కలంగా అర్హతలు ఉండవచ్చు, సర్టిఫికెట్లు, అవార్డులు ఉండవచ్చు. మనకు ప్రావీణ్యం ఉండడం వేరు. ఆ ప్రావీణ్యాన్ని దాన్ని అర్థించేవారికి అందజేయగలడమనేది మరో ప్రత్యేకమైన కళ. సూటిగా చెప్పాలంటే విషయం తెలియడం వేరు. తెలిసింది ఇతరులకు చెప్పడం వేరు. కాబట్టి ఒక్క డిమాన్‌స్ట్రేషన్ క్లాసన్నా లేందే మిమ్మల్ని లెక్చరర్ పదవికి నేను రికమెండ్ చేయలేను. కాలేజీ సెక్రటరీగారితో మాట్లాడి వేసవి సెలవులయిన తర్వాత మీకు డిమాన్‌స్ట్రేషన్ క్లాసు ఏర్పాటుచేస్తాను'' స్పష్టంగా సూటిగా చెప్పాడు షణ్ముఖ్.

షణ్ముఖ్ మాటల్తో కొంత నిరాశ చెందినా, భావుకత్వం, లోకవ్యవహార నైపుణ్యం ఈ రెండింటి సమ్మేళనమైన అతని వ్యక్తిత్వానికి ఆశ్చర్యపడుతూ థ్యాంక్స్ చెప్పి వినమ్రంగా సౌజన్య బయటపడింది. సౌజన్య తన గదిదాటి వెళ్లినా ఆమె ప్రభావం నుండి త్వరగా బయటపడలేకపోయాడు షణ్ముఖ్.

★ ★ ★

''ఒరే నాయనా షణ్ముఖా! బొమ్మల్ని వేసి వేసి నువ్వు ఓ బొమ్మలా తయారయ్యావ్! జీవం లేని బొమ్మలకు జీవం పోస్తూ, జీవమున్న బొమ్మల జీవితాన్ని పట్టించుకోవడం మానేసావురా'' గంపెడంత ఆత్మీయతతో పిడికెడంత నిష్ఠూరాన్ని కలిపి షణ్ముఖ్ తల నిమురుతూ అన్నది జానకమ్మ.




''అబ్బ ఈ ఉపోద్ఘాతాలు, ఉపన్యాసాలూ మాని చెప్పదలిచిందేదో సూటిగా చెప్పమ్మా!'' అన్నాడు షణ్ముఖ్.

''ఐతే సూటిగానే చెప్తాను విను. నిన్న మీ మామయ్య ఫోన్ చేశాడు. నీకు పిల్లనిస్తానని ఓ పెద్ద మనిషి తనను కలిశాడట. పిల్ల విద్యావంతురాలే కాదు గుణవతి కూడానట. ఆ అమ్మాయిని చూడడానికి ఇవ్వాళ సాయంత్రం మనం సీతమ్మధార వెళ్తున్నాం'' ముక్తసరిగా చెప్పదలిచింది చెప్పిన తల్లితో షణ్ముఖ్ ఏదో అనబోతుంటే వారిస్తూ ''ఆ ఇప్పుడేం తొందర, నాకు తీరుబాటులేదు... ఇలాంటి మాటలు విని విని విసుగెత్తిపోయింది. ఆరునూరైనా, నూరు ఆరైనా ఈరోజు మనం సీతమ్మధార వెళ్తున్నాం. అంతే'' ఆజ్ఞాపిస్తున్నట్లుగా అన్నది జానకమ్మ. ఇంక తప్పించుకోలేనని అర్థమై ''ఆరు నూరు కాకుండానే, నూరు ఆరు కాకుండానే మనం ఈరోజు సీతమ్మధార వెళ్తున్నాం. అంతే అదంతే'' అన్నాడు షణ్ముఖ్.

''ఇంతకూ ఆ అమ్మాయి, ఆ అమ్మాయి...'' అని మళ్ళీ ఏదో చెప్పబోతున్న తల్లికి అడ్డుతగిలి ''ఆ అమ్మాయి అమ్మాయే కదా! ఇంకేమీ చెప్పక్కర్లేదు. కాలేజీలో లెక్చరర్ పోస్టుకు ఓ అప్లికెంట్ డిమాన్‌స్ట్రేషన్ క్లాస్ ఉంది.



## అన్నీ చేస్తా

ప్రేక్షకుల అభిరుచి మేరకు అన్నిరకాల సినిమాలు చేయడానికి తారలు సిద్ధంగా ఉండాలి. మహిమా చౌదరి కూడా ఇలాంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేస్తోంది. 'గ్లామర్‌గా ఉండే పాత్రలతో పాటూ నేచురల్‌గా ఉండే పాత్రల్లో కూడా నటించడానికి ఎప్పుడూ రెడీగా ఉండాలి. ఒకోసారి గ్లామర్ పాత్రలకంటే ఇలాంటి పాత్రల ద్వారానే అందర్నీ ఆకట్టుకోవచ్చు. 'ఓం జై జగదీశ్' చిత్రంలో నేను ఇంటికి పెద్దకోడలిగా నటించాను. అలాగే 'దిల్ క్యా కరే'లో పెద్దకూతురిగా నటించాను. అన్నట్టు పాత్రల్లో మొనాటనీ అంటే నాకు చిరాకు. అందుకే ఎప్పుడూ నేను వెరైటీ పాత్రలు చేయడానికి సిద్ధంగా ఉంటాను' అంటోంది మహిమా.

త్వరగా వెళ్ళాలి'' అంటూ చకచకా బయటకు నడిచి కారు స్టార్ట్ చేశాడు షణ్ముఖ్. తృప్తిగా నవ్వుకుంది జానకమ్మ.

★ ★ ★

ఎదురుగుండా పెళ్లికూతురు స్థానంలో కూర్చున్న అమ్మాయిని చూసి నిర్ఘాంతపోయాడు షణ్ముఖ్.

చుట్టుపక్కల కలియజూస్తే కుర్చీలన్నీ ఖాళీగా ఉన్నాయి. ఇల్లు చూడడమన్న నెపంతో తమకందరూ ఏకాంతాన్ని కల్పించారని షణ్ముఖ్‌కు అర్ధమైంది.

ఎన్నో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్సుల్లో అనర్గళంగా ప్రసంగించిన షణ్ముఖ్‌కు ఏం మాట్లాడాలో అర్థంకాక

''మీరు...మీరు...'' అని నీళ్ళు నమిలాడు.

''ఔను నేను నేనే...నా పేరు సౌజన్య. మీ అమ్మగారు తమ ఇంట్లో కోడలు పోస్టు ఒకటి ఖాళీగా ఉందని సలహా ఇస్తే అప్లై చేశాను. ఐతే నేనేం చేయగలను. మా ఇంట్లో అప్పాయింటింగ్ అథారిటీ మా అమ్మదీ మా మామయ్యదీ అని అనకండి. వాళ్లిద్దరూ నా యోగ్యతల్ని పరిశీలించి ఆమోదముద్ర వేసి ఫైనల్‌గా మీ అప్రూవల్‌కోసం పంపారు. నా అర్హతల్ని మీరూ పరిశీలించవచ్చు'' షణ్ముఖ్‌ను నిరుత్తరుణ్ణి చేస్తూ చిలిపిగా అన్నది సౌజన్య.

ఓ లేలేత గులాబీ హృదయాన్ని స్పృశించినట్లు అనిపించింది షణ్ముఖ్‌కు. ఈరోజు కాలేజీలో డిమాన్‌స్ట్రేషన్ క్లాసు అద్భుతంగా నిర్వహించి తన వృత్తిలో భాగస్వామి అయింది. ఇలా తమ వృత్తులు ఒకటయ్యాయి.

కళను సామాజిక ప్రయోజనాలకు వినియోగించాలన్న తమ ప్రవృత్తులొకటే. ఇంక తనదంటూ మిగిలిన వ్యక్తిగత జీవితంలోకి ప్రవేశించడానికి ప్రేమహస్తాన్ని చాపిందీ సౌజన్య. అందుకోవాలా? వద్దా?

సౌజన్యను తనివితీరా పరికించసాగాడు షణ్ముఖ్. ఆమె బాడీ లాంగ్వేజ్ సాహచర్యానికి అనువైన దృఢ నిబద్ధతను సూచిస్తోంది. క్రమంగా గగనంలో అసందిగ్ధపు మబ్బులు వైదొలగి వెన్నెల పూలు తారాతోరణాలై వెలగసాగాయి.

★ ★ ★

అందంగా అలంకరింపబడ్డ శోభనపుగదిలో నవ వధువై సిగ్గు దొంతరలతో అడుగుపెట్టిన సౌజన్యను అక్కున చేర్చుకున్నాడు షణ్ముఖ్.

ఆలింగనాల పర్వంలో తీపిముద్రలు. ఆ ముద్రల్లో తీపి సంకేతాలు. ''నువ్వే నా సర్వస్వం సౌజన్యా!'' ప్రేమగా పలవరిస్తూ ''కాలేజ్‌లో డిమాన్‌స్ట్రేషన్ క్లాసు లేందే నీ లెక్చరర్ పోస్టుకు అప్రూవల్ ఇవ్వని నాపై కోపం లేదా సౌజన్యా!'' గోముగా అడిగాడు షణ్ముఖ్.

''ఉహూ! అందుకు కోపం లేకపోగా నీకు అందమూ ఉంది, లావణ్యమూ ఉంది. కానీ ఆ అందాన్ని లావణ్యాన్ని ఆశించే భర్తకు అందించగలగడమనేది మరో ప్రత్యేకమైన కళ.

సూటిగా చెప్పాలంటే అందం ఉండడం వేరు. ఆ అందాన్ని అందంగా భర్తకు అందించడం వేరు అంటూ 'డిమాన్‌స్ట్రేషన్ క్లాస్' అడగకుండానే పెళ్ళాం పోస్టుకు నాకు అప్రూవల్ ఇచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది'' అన్న సౌజన్య పలుకుల్లోని భావం షణ్ముఖ్‌ను గిలిగింతలు పెట్టింది.

''ఉహూ కొంటెదానివే'' అని అంటూ సౌజన్య అధరాల మధువుల్ని బలంగా జుర్రుకోసాగాడు షణ్ముఖ్.

సౌజన్య పెదాలు ప్రచండ వాయువీచికలకు విలవిల్లాడే మల్లె మొగ్గలయ్యాయి. వణికే పెదాలతో ''పన్నెండు పెదాల మీ అధరపానం ఈ ఏకముఖికి అధరపీడనంగా మారుతోంది షణ్ముఖ స్వామీ!'' అన్నది సౌజన్య మత్తుగా గమ్మత్తుగా.

షణ్ముఖుని ఆరు ముఖాలను, ఆ ఆరుముఖాల్లోని పన్నెండు అధరాలను, ఆ పన్నెండు పెదాలతో ఒకే ముఖంగల ప్రేయసి అధరాలపై ఒకే మారు ప్రేమ ముద్రలుంచితే కలిగే తీయని బాధను ఊహగా చేసుకుని చమత్కరించిన ఆమ రాసిక్యానికి మరింత రెచ్చిపోతూంటే మధురంగా ప్రతిస్పందించింది సౌజన్య.

క్రమంగా చిత్రాలు వేసే చిత్రకారులిర్వురూ శోభనపర్యంకంపై ఒకరిలో ఒకరు ఐక్యమయ్యారు. సృష్టి సృజించిన ఓ అందమైన అర్ధనారీశ్వర చిత్రం దర్పణంలో ప్రతిబింబించసాగింది.

అదే అదే సృష్టి చిత్రంలోని చిత్రాతిచిత్రమైన విచిత్ర చిత్రం.

ఎరగనివారు, లొంగనివారు, అచ్చెరువొందనివారు లేని అతి రహస్యచిత్రం.

ఈ సృష్టి మనుగడకు, నడవడికి ఆధారమైన 'చిత్రం'.

☆

## ఉందిలే మంచి కాలం..

**డేర్** అండ్ డ్యాషింగ్‌గా ఉండే సల్మాన్ ఖాన్ వైఖరిలో ఇప్పుడు మార్పు కొట్టొచ్చినట్టు కన్పిస్తోంది. కోర్టు కేసుల అనంతరం విడుదలైన 'తేరే నామ్' చిత్రం పాడైపోయిన సల్మాన్ ఇమేజ్‌ని తిరిగి తెరిపినపడేట్టు చేసింది.

'ఈ సినిమా నాకెంతో ఉత్తేజాన్నిచ్చింది. మళ్లీ నా కెరీర్ ఊపందుకుంటోంది. అన్నట్టు నేను భరజాత్య సినిమాతో పాటూ ప్రవీణ్‌షా కొత్త చిత్రంలో కూడా నటిస్తున్నాను.

కొత్త సంవత్సరంలో నాకెరీర్ ఇంకా మలుపులు తిరుగుతుందన్న ఆశాభావంతో ఉన్నాను' అంటున్నాడు సల్మాన్‌ఖాన్.

